www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

సోమవారం 7 జూలై 2025
సంపుటి :07 సంచిక : 41 , పేజీలు : 12 వెల:రూ. 5/-
తెలుగు దినపత్రిక



భారతరత్నను బాబు జగజీవన్ రామ్ గారికి రావడానికి నా వంతుగా కృషి చేస్తా
- ఎమ్మెల్యే పాయల్ శంకర్

## శ్యామాప్రసాద్ ఆశయాలను అమలు చేస్తున్న మోదీ ప్రభుత్వం

- 370 ఆర్టికల్ రద్దు, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా ముఖర్జీ ఆకాంక్షలే
- దళారీ వ్యవస్థ లేకుండా లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి



కరీంనగర్ వెలుతురు జూలై 06:
శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆలోచనలను, ఆశయాలను, ఆకాంక్షలను బీజేపీ తూ.చ తప్పకుండా అమలు చేస్తోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ముఖర్జీ ఆకాంక్షలకు అనుగుణంగా వాజ్ పేయి ప్రభుత్వం అణ్వాయుధాలను సమకూరిస్తే... 370 ఆర్టికల్ ను రద్దు చేసి శ్యామా ప్రసాద్ ముఖర్జీ కలను నరేంద్రమోదీ నెరవేర్చారని పేర్కొన్నారు. దేశ స్వాలంబన కోసం శ్యామా ప్రసాద్ ముఖర్జీ పరితపిస్తే మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా పేరుతో దేశం స్వయం సమృద్ధి సాధించేలా ఆచరణలోకి తీసుకొచ్చిన మహనీయుడు నరేంద్రమోదీ అని తెలిపారు. "దేశ విభజన సమయంలో అనుకోని పరిస్థితుల్లో మాతృభూమికి తిరిగి వస్తే పౌరసత్వ సవరణ బిల్లును తీసుకొచ్చిన ప్రభుత్వం నరేంద్రమోదీదే శ్యామాప్రసాద్ ముఖర్జీ ఆశయాల మేరకు మధ్య దళారీ వ్యవస్థ లేకుండా ప్రభుత్వ ఫలాలను నేరుగా లబ్దిదారులకు అందిస్తున్న ప్రభుత్వం నరేంద్రమోదీదే"అని కొనియాడారు.

శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదివారం రోజున కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావుసహా స్థానిక నేతలతో కలిసి ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం దేశం కోసం, పార్టీ కోసం ముఖర్జీ చేసిన త్యాగాలను కొనియాడుతూ ఒక ప్రకటన విడుదల చేశారు.. ఆ ప్రకటనలోని ముఖ్యాంశాలు... భారతదేశ అసలు సిసలైన హీరో శ్యామాప్రసాద్ ముఖర్జీ. దేశం కోసం యుద్దం చేయడానికి సిద్దంగా ఉండాలని జన సంఘ్ కార్యకర్తలను

### గవర్నర్, సిఎం ఆలోచనలకు అనుగుణంగా
## చెంచులకు 13 వేల ఇందిరమ్మ ఇండ్లు

- గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 9 వేల ఇందిరమ్మ ఇండ్లు
- నేడు మున్ననూర్‌లో మంజూరు పత్రాలు అందజేయనున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



హైదరాబాద్ వెలుతురు జూలై 06:
సమాజంలో అత్యంత వెనుకబడిన చెంచులు దశాబ్దాల పాటు సొంత ఇండ్లకు నోచుకోలేదని వారి సొంతింటి కలను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం సాకారం చేస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

## కేంద్రం నుంచి ఏకాణా తేలేని మీరు మాకు లేఖలు రాయడం విడ్డూరం?

- మోడి సర్కార్ మెగా ఫెయిల్యూర్స్ సంగతేంది రామచందర్ రావు గారు?
- బీజేపీ చీఫ్ లేఖపై బహిరంగ లేఖ ద్వారా మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్

హైదరాబాద్ వెలుతురు జూలై 06:
11 ఏండ్ల క్రితం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ దేశ ప్రజలను అడుగడునా వంచింది. గత మూడు ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలను విస్మరించి ప్రజల ఆశలపై నీల్లు చల్లారు. వాగ్దానాలతో ఊదరగొట్టడం విద్వేషాన్ని రెచ్చగొట్టడం అబద్దాలను ఆవిష్కరించడం తప్ప మీరు చేసిందేమి లేదు. రైతులు, యువకులు,



మహిళలు, పేదలు, ఎస్సీ, ఎస్టీ,

## ఇన్ని ఇళ్లు ఇచ్చిన చరిత్ర ఎక్కడా లేదు

- ఖమ్మం జిల్లా మధిరలో పర్యటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ
- ఈ ఏడాది రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని వెల్లడి
- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఎలాంటి మేలు జరగలేదని విమర్శ
- మధిరలో రూ.6.45 కోట్లతో ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఖమ్మం వెలుతురు జూలై 06:
పేద ప్రజల సొంతింటి కలను తమ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆదివారం తన సొంత నియోజకవర్గమైన ఖమ్మం జిల్లా మధిరలో



## బ్రెజిల్‌లో మోదీకి ఆధ్యాత్మిక స్వాగతం.. గణేశ మంత్రంతో స్వాగతం పలికిన కళాకారులు

- బ్రిక్స్ సదస్సు కోసం బ్రెజిల్ చేరుకున్న ప్రధాని మోదీ
- రియోలో 'ఓం గం గణపతయే నమః' మంత్రంతో ఘన స్వాగతం
- స్థానిక కళాకారుల ప్రదర్శనకు ప్రధాని మోదీ ముగ్ధులు
- ప్రతి కళాకారుడినీ అభినందించిన ప్రధాని
- మోదీని కలవడం జీవితంలో మర్చిపోలేమన్న కళాకారులు
- నాలుగు రోజుల పాటు బ్రెజిల్‌లో కొనసాగనున్న ప్రధాని పర్యటన






## తెలంగాణలో యూరియా కొరతపై విచారణ జరపాలి
- కేటీఆర్ డిమాండ్

- తెలంగాణలో తీవ్రమైన యూరియా కొరత
- కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్
- బ్లాక్ మార్కెట్‌పై తక్షణమే విచారణ జరపాలని డిమాండ్
- యూరియా బస్తా ధర రూ.325కు పెరిగిందని ఆరోపణ
- కేంద్రం నుంచే సరఫరాలో లోటు జరిగిందంటున్న రాష్ట్ర ప్రభుత్వం



హైదరాబాద్ వెలుతురు జూలై 06:
తెలంగాణలో తీవ్రమైన ఎరువుల కొరత నెలకొందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో యూరియాను బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్నారని ఆరోపిస్తూ, ఈ వ్యవహారంపై తక్షణమే

(మొదటి పేజీ తరువాయి..)

# శ్యామాప్రసాద్ ఆశయాలను అమలు చేస్తున్న మోదీ ప్రభుత్వం

పిలుపునివ్వడమే కాకుండా కార్యకర్తలకు తుపాకీలిచ్చి పాకిస్తాన్ పై యుద్ధం చేయడానికి పంపిన వీరుడు. పార్టీ, రాజకీయాల కంటే దేశమే ఫస్ట్ అని చాటి చెప్పిన గొప్ప నేత శ్యామాప్రసాద్ ముఖర్జీ. దేశం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న ఏకైక జాతీయ పార్టీ అధ్యక్షులు, పార్లమెంట్ లో ఏకైక ప్రతిపక్ష నేత కూడా ఆయనే. కాశ్మీర్ వెళ్లడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పర్మిట్ కార్డు తప్పనిసరి చేస్తే నా దేశం వెళ్లడానికి పర్మిట్ కార్డు ఎందుకని ప్రశ్నిస్తూ 'ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్, దో నిషాన్ నహీ నహీ ఛలేగా...నహీ ఛలేగా' అంటూ 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడిన మహనీయుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ. ఆనాడు పర్మిట్ అవసరం లేదని పేర్కొంటూ కశ్మీర్ బయలుదేరిన శ్యామా ప్రసాద్ ముఖర్జీని నాటి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి కనీస సౌకర్యాలు లేని జైల్లో నిర్బంధానికి గురి చేసింది. ఆనాడు అటువైపుగా వెళుతున్న నాటి ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ ముఖర్జీని పరామర్శించాలని సోయి లేకుండా వెళ్లిపోయారు. ఆ నిర్బంధంలోనే అనుమానాస్పద స్థితిలో ముఖర్జీ మరణిస్తే కనీసం విచారణ జరపని అమానవీయ ప్రభుత్వం కాంగ్రెస్ ది. ఆయన చనిపోయాక కాశ్మీర్ కు వెళ్లడానికి వీసా తప్పనిసరి అనే విధానాన్ని నెహ్రూ ప్రభుత్వం రద్దు చేసింది. ఇది బీజేపీ సాధించిన తొలి విజయం. స్వతంత్ర ఫలాలు అట్టడుగు స్థాయి వరకు తీసుకెళ్లాలని పార్లమెంట్ లో పోరాడితే... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సైతం శ్యామాప్రసాద్ కు మద్దతు తెలిపారంటే ఆయన గొప్పతనం, కమిట్ మెంట్ ను అర్ధం చేసుకోవచ్చు. ఆనాడు పార్లమెంట్ లో నెహ్రూ మాట్లాడుతూ 'నీ పార్టీ ఎంత? నువ్వెంత? నీ పార్టీని మొత్తం నాశనం చేస్తా'నని చెబితే.... అందుకు ప్రతిగా నా పార్టీని నాశనం చేయడం సంగతి తరువాత..."నాశనం చేస్తాననే మీ ఆలోచననే నాశనం చేస్తా"నంటూ ధీటుగా బదులిచ్చిన నాయకుడు శ్యామాప్రసాద్ ముఖర్జీ. భారతదేశ రక్షణ కోసం అణ్వస్త్రాలు ఉండాలని ఆకాంక్షించిన దూరదృష్టి కలిగిన నాయకుడు. ఆ మహనీయుడి ఆశయాలు, ఆకాంక్షలను అమలు చేయడమే ఆయనకు అందిస్తున్న ఘనమైన నివాళి.

## భారతరత్నను బాబు జగజీవన్ రామ్ గారికి రావడానికి నా వంతుగా కృషి చేస్తా

**ఆదిలాబాద్ వెలుతురు జూలై 06:**
ఆదివారం రోజున ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో 39 వ వర్ధంతి సందర్భంగా వారికి ఘనమైన నివాళులు అర్పిస్తూ,, అదిలాబాద్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు పాయల్ శంకర్ గారు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల నుంచి ఎదిగి ఈ దేశ స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని దేశ రాజ్యాంగ రచనలో తన పాత్రను వహించి, ఈ దేశానికి అందరికంటే ఎక్కువ కాలం సుదీర్ఘంగా పార్లమెంటు నేతగా సేవలందించిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ దక్కింది, ఈ దేశం సంక్షోభంలో ఉన్నప్పుడు పరిపాలన వ్యవస్థలను గాడిలో పెట్టే విధంగా సంస్కరణలు తీసుకొచ్చారు, ఆహార కొరత ఉన్నప్పుడు అధిగమించే విధంగా వ్యవసాయ శాఖ మంత్రిగా తీవ్రంగా కృషి చేశారు, రైల్వే శాఖ తపాల శాఖలకు ప్రాతినిధ్యం వహించి వన్నెతెచ్చారు, రక్షణ శాఖ మంత్రిగా యుద్ధరంగంలో భారతదేశాన్ని గెలిపించడం కోసం కృషి చేశారు, ఇలా చెప్పుకుంటూ పోతే వారి సేవలు 50 సంవత్సరాల పాటు ఈ దేశానికి అందించారు కావున వారి జయంతులు వర్ధంతిలు చేయడమే కాకుండా వారికి మనమంతా ఇచ్చే నిజమైన నివాళులే భారతరత్న అవార్డు రావడం కోసం కేంద్ర ప్రభుత్వం పెద్దల దృష్టికి తీసుకువెళ్తానని వారు మాట్లాడారు, దళిత సమాజం ఐక్యతతో వారి ఆశయాలు వారు కలలుగన్న సమ సమాజం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో దళిత సంక్షేమ శాఖ అధికారులు, మనోహర్ సునీత, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, జగ్జీవన్ రామ్ కమిటీ అధ్యక్షులు, మల్యాల స్వామి, బీజేపీ నాయకులు లాలా మున్నా. ఆకుల ప్రవీణ్. జోగు రవి. అశోక్.. ప్రవీణ్... ఇండ్ల ఎల్లన్న, అడ్వకేట్ వినయ్ సాగర్, గుర్రాల ఆశన్న గణేష్, రాజన్న ,మనోజ్ రామదాస్, సూర్యకాంత్ మడిపల్లి మనోజ్, పెద్దింటి సూర్యప్రసాద్, కడదారపు ప్రవీణ్, పెంటన్న, రమేష్, ఇజ్జగిరి అశోక్, నాగన్న, మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు, కొల్లూరి శంకర్, కడదార కిష్టన్న, సంతోష్, ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

### గవర్నర్, సిఎం ఆలోచనలకు అనుగుణంగా

## చెంచులకు 13 వేల ఇందిరమ్మ ఇండ్లు

రాష్ట్రంలోని ఉట్నూరు, భద్రాచలం, మున్ననూర్, ఏటూరు నాగారం నాలుగు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ( ఐటిడిఎ)ల పరిధిలోని 21 నియోజకవర్గాలలో సచ్యురేషన్ పద్దతిలో 13,266 చెంచు కుటుంబాలను ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో శాశ్వత గృహాలను నిర్మించాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గారు పలు సందర్భాలలో సూచించడం జరిగిందని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అనేక సందర్భాలలో గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి, ముఖ్యంగా వారి నివాస గృహాల నిర్మాణంపై అనేక సూచనలు చేశారని గవర్నర్, ముఖ్యమంత్రి సూచనలు సలహాల మేరకు గిరిజన ప్రాంతాల్లో చెంచులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో భాగంగా సోమవారం నాడు అచ్చంపేట నియోజకవర్గం మున్ననూర్‌లో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి చెంచులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను స్వయంగా తానే అందజేస్తున్నట్లు తెలిపారు. అడవులను నమ్ముకొని జీవించే గిరిజనులలో చెంచులు ఒక జాతి అని. వీరు అడవుల్లో వేటాడటం, అటవీ ఫలసాయం సేకరించి అమ్ముకొని జీవనం సాగిస్తున్నారని . చిన్నచిన్న గుడిసెలు తప్ప వీరికి పక్కా ఇల్లు ఎలా ఉంటుందో ఊహకు అందని విషయమని, అలా అని ఆ అడవి ప్రాంతాల్ని వదలి వారు బతక లేరు. అందుకే వీరు జీవించే ప్రదేశంలోనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన కూడా చేయలేదన్నారు. ఉట్నూరు ఐటిడిఎ పరిధిలో ( 10, 836ఇండ్లు) మంచిర్యాల 157, నిర్మల్ 153, ఆసిఫాబాద్ 3371, బోధ్ 163, ఖానాపూర్ 2257, సిర్పూర్ 227, అదిలాబాద్ 2848, బెల్లంపల్లి 223, భద్రాచలం ఐటిడిఎ పరిధిలో అశ్వరావుపేట 274, మున్ననూర్ చెంచు స్పెషల్ ప్రాజెక్ట్ లో ( 2156) అచ్చంపేట్ 785, మహబూబ్‌నగర్ 245, పరిగి 63, తాండూర్ 174, కొల్లాపూర్ 105, కల్వకుర్తి 120, వికారాబాద్ 63, దేవరకద్ర 64, నాగార్జునసాగర్ 17, మొత్తంగా 13,266 ఇండ్లను చెంచులకు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. ఈ ఏడాది రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లును మంజూరు చేస్తున్నామని, అయితే ఐటిడిఎ పరిధిలోని గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 700 ఇండ్ల చొప్పున 8750 ఇండ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. గిరిజన ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిర్మాణ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు.

## తెలంగాణలో యూరియా కొరతపై విచారణ జరపాలి

విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.
ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా కేటీఆర్ స్పందించారు. "సబ్సిడీపై రూ.266.50కి లభించాల్సిన యూరియా బస్తా ధర, ఇప్పుడు రూ.325కి ఎందుకు పెరిగింది? దీనికి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, ప్రజలకు సమాధానం చెప్పాలి" అని ప్రశ్నించారు. ఈ కృత్రిమ కొరతను ఎవరు సృష్టిస్తున్నారు? తెర వెనుక ఉండి ఈ బ్లాక్ మార్కెట్ దందాను నడిపిస్తున్నదెవరు? అని నిలదీశారు. ఆధార్ కార్డు తప్పనిసరి చేసినా రైతులకు కనీసం ఒక్క బస్తా యూరియా కూడా ఇవ్వలేని దుస్థితి ఎందుకొచ్చిందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం రైతు భరోసా, రుణమాఫీ వంటి హామీలను అమలు చేయడంలో విఫలమైందని కేటీఆర్ విమర్శించారు. మరోవైపు, ఖరీఫ్ సీజన్‌లో యూరియా కొరత రైతులను తీవ్రంగా వేధిస్తోంది. రాష్ట్రంలో 1.94 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరత ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. ఈ విషయంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గత వారమే కేంద్రానికి లేఖ రాశారు. ఏప్రిల్, మే, జూన్ నెలలకు గాను తెలంగాణకు 5 లక్షల టన్నుల యూరియాను కేటాయించిన కేంద్రం, కేవలం 3.06 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేసిందని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. తక్షణమే మిగిలిన కోటాను విడుదల చేయాలని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డాను కోరారు. అలాగే, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు కూడా లేఖలు రాసి, ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### కేంద్రం నుంచి ఏకాణా తేలేని మీరు

## మాకు లేఖలు రాయడం విడ్డూరం?

బీసీ,మైనారిటీ..ఇలా అన్ని వర్గాలను వంచించిన చరిత్ర మీది. మీ వైఫల్యాలు రాస్తే రామయణమంత, వింటే భారతమంత. అలాంటి మీరు మా సీఎం గారికి లేఖలు రాయడం విడ్డూరంగా ఉంది. గురువింద సామేతను గుర్తు చేసే విధంగా ఉన్న మీ లేఖ నవ్వు తెప్పిస్తుంది. ఒక వేలు ఇతరుల వైపు చూపితే నాలుగు వేళ్లు మీ పైపే చూపుతాయన్న ఇంగితాన్ని మరిచిన మీకు మీ హామీల ఉల్లంఘనను గుర్తు చేస్తున్నాం. 60 ఏండ్లు దాటిన సన్న చిన్నకారు రైతులకు నెలకు పింఛన్లు ఇస్తామని 2019 పార్లమెంటు ఎన్నికల ప్రణాళికలో పేజీ నెం. 13 లో ప్రామిస్ చేశారు? అమలు చేశారా? ఎంత మంది రైతన్నలకు పింఛన్లు ఇచ్చారు? పంట పెట్టుబడి సహాయం కోసం రైతులకు ఏడాది ఇచ్చే రూ.6 వేల కిసాన్ సమ్మాన్ నిధిని పెంచుతామని ప్రగల్బాలు పలికారు? పెంచిన పాపన పోయారా? తెలంగాణ కోసం వందలాది మంది విద్యార్థులు బలిదానం తీసుకుంటే తెలంగాణ ఇవ్వడాన్ని పార్లమెంట్ లో ప్రధాన మంత్రి మోడీ తప్పు పట్టడం పై మీ స్టాండ్ ఏంటి..? దానిని తప్పు అంటారా..? సమర్థిస్తారా..? తెలంగాణకు 11 సంవత్సరాల్లో ఏం చేశారు..? తెలంగాణ కు ఒక్క రూపాయి రాకపోతే మీరు కానీ ఈ రాష్ట్రంలో ఉన్న 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఏం చేశారు.. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని పదేండ్ల కింద ప్రామిస్ చేశారు? ఇప్పటికే 10 లక్షల ఉద్యోగ ఖాళీలు అట్లనే ఉండటం వాస్తవం కాదా? పదకొండేండ్లలో దేశంలో ఒక్క రేషన్ కార్డును ఇవ్వని దుస్థితి మీది కాదా? పైగా దేశంలో ఒక కోటి 31 లక్షల మందికి రేషన్ బియ్యం ఎగ్గొట్టిన పాపం మీది కాదా? మీ ఏలుబడిలో నిత్యావసర సరుకుల ధరలు రెట్టింపు అయినా.. వికలాంగులు, వృద్దులు, వితంతువులకు ఇచ్చే సామాజిక పింఛన్లను పదకొండేండ్లుగా పెంచకుండా అన్యాయం చేసింది మీరు కాదా? రైళ్లలో ఈ వర్గాలకు రాయితీలు ఎత్తేసిన అమానవీయులు మీరు కాదా? లీటర్ పెట్రోల్ ధరను రూ.70 నుంచి రూ. 110 కి పెంచింది మీరు కాదా? లీటర్ డిజిల్ రూ. 50 నుంచి రూ. 100 కి పెంచిది మీరు కాదా? గ్యాస్ బండ ధరను రూ.400 నుంచి రూ.1100 చేసింది మీరు కాదా? 2014 ఎన్నికల ప్రచారంలో ధరల పెరుగుదలపై మొసలి కన్నీరు కార్చిన మీరు అధికారంలో కి వచ్చి ధరలను అమాంతం ఎందుకు పెంచారు? డాలరు 60 రూపాయలున్నప్పుడు గుండెలు బాదుకున్న మోడి..ఇప్పుడు డాలరు 84 రూపాయలయ్యింది. ఎందుకో మాట్లాడరు? ప్రతి ఇంటికి రూ. 15 లక్షలు పంచుతామని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని ఓట్లేయించుకుని..ఇప్పుడు సడిసప్పుడు చేయంది మీరు కాదా? సెస్ ల పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రతి రోజు వేయి కోట్లు సంపాదిస్తూ ప్రజల నడ్డి విరుస్తుంది మీ ప్రభుత్వం కాదా? రైల్ల టికెట్ల ధరలు పెంచిది మీరు కాదా? యూపీలో 26 వేలు, ఎంపీ లో 22 వేలు..ఇలా దేశంలో లక్ష ప్రభుత్వ పాఠశాలలను మూసేసింది మీ ప్రభుత్వం కాదా? పీఎం ఫసల్ బీమా పథకంలో కేంద్ర వాటా తగ్గించి రైతులకు భారంగా మార్చింది మీరు కాదా? 2022 లోపు అందరికి ఇండ్లు, టాయిలెట్లు, నల్లా కనెక్షన్లు ఇస్తామని హమీ ఇచ్చారు? ఇచ్చారా మరి? తప్పుడు జీఎస్టీ, తప్పుడు ఆర్థిక విధానాలతో రాష్ట్రలకు నష్టం చేస్తున్నది మీరు కాదా? రూ. 130 లక్షల కోట్లు అప్పులు చేసి ప్రతి ఏటా వడ్డీలకే రూ. 12 లక్షల కోట్లు చెల్లిస్తూ దేశాన్ని అధోగతి పాలు చేస్తుంది మీరు కాదా? విద్వేశ ప్రచారం, విధ్వంస చర్యలు, రాజకీయ నియంత్రుత్వం, ఆర్థిక వ్యవస్థలో కార్పోరేట్ల పెత్తనం, మత ఆదిపత్యం, కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగం, అధికార కర్కషత్వం తప్ప మోడి హాయంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డయా? మీ తీరు వల్ల తెలంగాణ రెండు రకాలుగా నష్టపోతుంది. ఒక వైపు మీ విధానాల వల్ల తెలంగాణ ప్రజలు నష్టపోతుంటే..విభజన హమీలను నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలను దగా చేస్తున్నది మీరు కాదా? కాజీపేట కు రావాల్సిన రూ. 20 వేల కోట్ల కోచ్ ఫ్యాక్టరిని గుజరాత్ కు తరలించి తెలంగాణ పొట్ట గొట్టింది మీరు కాదా? ఐటీఐఆర్ ను రద్దు చేసి యువతకు అన్యాయం చేసింది మీరు కాదా? పాలమూరు - రంగా రెడ్డి ఎత్తిపోతల కి జాతీయ హోదా ఇవ్వకుండా మీనవేషాలు లెక్కిస్తుంది మీరు కాదా? పోలవరం ముంపు తో సంబంధం లేని అయిదు పంచాయతీలను ఏపీ లో విలీనం చేసి భద్రాద్రి రామయ్య భూములును ఏపీకి అప్పనంగా అప్పగించింది మీరు కదా? కోట్ల రూపాయల ఖర్చుతో రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నాం అని గొప్పలు చెప్పే మీకు..

భద్రాద్రి రాముడికి 17 కిలోమీటర్ల దూరంలోని పాండురంగాపురం స్టేషన్ కనపడదా? మూసి ప్రక్షాళన కోసం మోడి సర్కార్ ఇప్పటి వరకు ఒక్క రూపాయి మంజూరు చేయకున్నా మూతి మూసుకుంది మీరు కాదా? గంగా ప్రక్షాళన కోసం మోడి ప్రభుత్వం గత ఎనిమిదేల్లలో 10,792 కోట్లు మంజూరు చేసింది. మరో 36 నదుల ప్రక్షాళన కోసం ఆరు వేల కోట్ల మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కాని ఆ జాబితాలో మూసి లేకపోవడం మీ అసమర్దత కాదా? హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-వరంగల్, హైదరాబాద్-విజయవాడ, హైదరాబాద్-నాగ్‌పూర్ రూట్లలో ఇండ్రస్టియల్ కారిడార్, ఢిఫెన్స్ కారిడార్ ఏర్పాటు అన్నారు..అయ్యిందా? కృష్ణా జలాల్లో నీటి వాట తెల్చకుండా నాన్చుతుంది మీరు కాదా? సిరిసిల్లలో మెగా పవర్లూం క్లస్టర్ ఏర్పాటును పట్టించుకోనిది మీ కేంద్ర ప్రభుత్వం కాదా? తెలంగాణకు ఐఐఎం ఇవ్వకుండా మోసం చేసింది మీరు కాదా? వెనకబడిన జిల్లాలకు ఇవ్వాల్సిన %దీ=+ఖీ% నిధులు తెలంగాణ కు ఎగ్గోటింది మీరు కాదా? ఇలా అడుగడునా తెలంగాణ ప్రజలను వంచించి..వట్టి లేఖలు రాస్తే ప్రయోజనం లేదు. చేతనైతే మోడిగారికి లేఖ రాసి..ఎన్నికల్లో ఇచ్చిన హమీలను నెరవేర్చండి. అంతే గాని ఏడాదిన్నర క్రితం ఏర్పాటైన ప్రజా ప్రభుత్వం అప్పుడే అన్ని చేసేయాలని మీరు లేఖలు రాయడం మీ గుడ్డి ద్వేషానికి అద్దం పడుతోంది.

## ఇన్ని ఇళ్లు ఇచ్చిన చరిత్ర ఎక్కడా లేదు

పర్యటించిన ఆయన, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరంలోనే రూ.22,500 కోట్ల భారీ బడ్జెట్‌తో రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని భట్టి తెలిపారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఒకేసారి ఇన్ని గృహాలు కేటాయించలేదని ఆయన పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదల కోసం ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని ఆయన విమర్శించారు. తాము రైతు భరోసా కోసం రూ.17,500 కోట్లు చెల్లించామని గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ, రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగుల కోసం రూ.8 వేల కోట్లతో 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని, డ్వాక్రా మహిళలకు రూ.లక్ష కోట్లతో రుణ సౌకర్యం కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని భట్టి విక్రమార్క వెల్లడించారు. అనంతరం, మధిర పట్టణ అభివృద్ధిలో భాగంగా రూ.6.45 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అంబారుపేట పెద్ద చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంతో పట్టణానికి కొత్త శోభ వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి ని ఘనంగా నిర్వహించిన యాచారం మండల బిజెపి నాయకులు

### బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించి మొక్కలు నాటడం జరిగింది





**యాచారం వెలుతురు జూలై 06:**
డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి ని పురస్కరించుకొని యాచారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించి మొక్కలు నాటడం జరిగింది, ఇట్టి కార్యక్రమనికి ముఖ్య అతిధిగా వచ్చిన రాష్ట్ర కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ఆలోచనలు నేడు మన ప్రధాని నరేంద్ర మోడీ అవలంబిస్తున్నారు, భారత దేశం లో ఒకే విధానం, ఒకే చట్టం ఒకే ప్రధాని ఉండాలని అనే ఆలోచన డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీది అని అయినా వేసిన సిద్ధాంతం వల్ల నేడు భారత దేశం నరేంద్ర మోడీ నాయకత్వం లో అన్ని రాష్ట్రాలలో బలంగా ఉందని అన్నారు,ఇట్టి కార్యక్రమం లో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి జంగయ్య గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగికర్ రమేష్, బిజెపి మాజి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ,ఉపాధ్యక్షులు నారిమల్ల రమేష్ బీజేవైఎం మండల అధ్యక్షులు బూత రాజు నాగరాజు, బిజెపి సీనియర్ నాయకులు వల్లముల బాల్ రెడ్డి, నాయిని పాండు రెడ్డి, ముదిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,విరబొమ్మల శ్రీనివాస్ గుప్త, కుంచారం సందీప్ రెడ్డి,రమేష్ ముదిరాజ్, గుడాల వెంకటేష్, లింగం తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గ్రీన్ హిల్స్ హౌసింగ్ కాలనీ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు

**దుండిగల్ వెలుతురు జూలై 06:**
ఆదివారం రోజున దుండిగల్ మున్సిపాలిటీ 14వ వార్డుకు చెందిన గ్రీన్ హిల్స్ హౌసింగ్ కాలనీ రెసిడెన్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు దుండిగల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... సంక్షేమ సంఘాలు అభివృద్ధికి వారదులుగా ఉండాలని, గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ బస్తీలు, కాలనీలలో మౌలిక వసతుల కల్పనలు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించామని, రాబోయే రోజుల్లో కూడా నియోజకవర్గ అభివృద్ధిలో వెనుకడుగు వేసేదిలేదని, నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపథాన నిలపడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు కస్తూరి అమర్నాథ్, ప్రధాన కార్యదర్శి జీ దామోదర్, కోశాధికారి నర్ర రాజ్, ఉపాధ్యక్షులు డి. రఘుపతి రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎన్.రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్ నర్రా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సుధాకర్, దాసరి నరేష్, టి. అనంత రాములు, పి.రామనర్సింహా రెడ్డి, బి. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## బ్రెజిల్‌లో మోదీకి ఆధ్యాత్మిక స్వాగతం.. గణేశ మంత్రంతో స్వాగతం పలికిన కళాకారులు

బ్రిక్స్ దేశాల 17వ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు బ్రెజిల్ వెళ్లిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి అక్కడ ఒక అపూర్వ, ఆధ్యాత్మిక స్వాగతం లభించింది. రియో డి జనీరో నగరంలో విమానం దిగిన ప్రధానికి, స్థానిక సంగీత కళాకారులు 'ఓం గం గణపతయే నమః' అనే సంస్కృత గణేశ మంత్రాన్ని ఆలపించి ఘనంగా స్వాగతం పలికారు. భారతీయ సంప్రదాయ సంగీతానికి బ్రెజిల్ సంగీత శైలిని జోడించి, అక్కడి గాయనీగాయకులు ఈ మంత్రాన్ని అద్భుతంగా ఆలపించారు. ఈ ప్రదర్శనను చూసి ప్రధాని మోదీ ఎంతో ముగ్ధులయ్యారు. ఆయన చేతులు జోడించి, చిరునవ్వుతో నిలుచుండిపోయారు. ఈ ఆధ్యాత్మిక స్వాగతం భారత సాంస్కృతిక వారసత్వం ప్రపంచవ్యాప్తంగా ఎంతగా విస్తరిస్తోందో తెలియజేసింది. కార్యక్రమం ముగిశాక, ప్రధాని మోదీ స్వయంగా ఆ కళాకారులను కలిసి అభినందించారు. ప్రతి ఒక్కరితో కరచాలనం చేసి, వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. "ప్రధాని మా ప్రదర్శనను ఇంతగా ఆస్వాదించడం మాకు ఎంతో ఆనందాన్నిచ్చింది. ఆయన మమ్మల్ని వ్యక్తిగతంగా కలవడం ఎప్పటికీ మరిచిపోలేం" అని కళాకారులు తమ సంతోషాన్ని పంచుకున్నారు.ప్రధాని మోదీ బ్రెజిల్‌లో నాలుగు రోజుల పాటు పర్యటించనున్నారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా ఆయన అర్జెంటీనా నుంచి ఇక్కడికి చేరుకున్నారు. రియోలో జరిగే బ్రిక్స్ సదస్సు అనంతరం, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా ఆహ్వానం మేరకు రాజధాని బ్రసీలియాలో పర్యటిస్తానని ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. ప్రస్తుతం బ్రిక్స్ కూటమిలో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈ వంటి దేశాలు కూడా సభ్యులుగా ఉన్న సంగతి తెలిసిందే.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ..



**మేడిపల్లి వెలుతురు జూలై 06:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో తొలి అడుగైన భూమి పూజా కార్యక్రమం బోడుప్పల్ నగరపాలక సంస్థ 21వ డివిజన్ పరిధిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి,మాజీ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్,ఇందిరమ్మ కమిటీ చైర్మన్ భూక్య సుమన్ నాయక్ హాజరై లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ఇందిరమ్మ కమిటీసభ్యులు జ్ఞానేశ్వర్, వెలిగొండయ్య, గోవిందచారి, డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు పూల ప్రకాష్, నరేందర్ రెడ్డి, చంద్రం గౌడ్, సునీల్, పరశురాములు, పాండు,కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వక్ బోర్డు సిఈఓ గా నియమితులైన ఎండి అసదుల్లా కు శుభాకాంక్షలు తెలిపిన జి.స్వరూప్



**కూకట్ పల్లి జూలై 6 వెలుతురు:**
తెలంగాణ రాష్ట్ర వక్ బోర్డు శాశ్వత సీఈఓ గా ఎండి అసదుల్లా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. ఎండి అసదుల్లాను వక్ బోర్డు సీఈఓ గా నియమించడంతో న్యాయవాది డాక్టర్ మిథున్ పాలందర్ థోర్, తెరాస నాయకుడు జి. స్వరూప్ ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్వరూప్ మాట్లాడుతూ అసదుల్లా సేవలను గుర్తుంచి ఆయనకి పదవి అప్పజెప్పినందుకు ఆనందం వ్యక్తం చేశారు. సమాజ సంక్షేమం పట్ల అంకితభావంతో వ్యవహరించి అసదుల్లాకు ఈ పదవి దక్కడంతో వారు హర్షం వ్యక్తం చేశారు. ఆయన పదవిని సమర్థవంతంగా నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.

వెలుతురు

## దేశ సమగ్రతను కాపాడేందుకు శ్యామ ప్రసాద్ ముఖర్జీ చేసిన కృషి చిరస్మరణీయం

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు జూలై 06:**
ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శ్యామప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలన సాగిస్తున్నారని, ఆ మహనీయుడు చూపిన బాటలో కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పతంగే బ్రహ్మానంద్, లాలా మున్నా, జోగురవి, ఆకుల ప్రవీణ్, భీం సేన్ రెడ్డి, గొర్ల రాము. ఆశిష్ .తదితరులు పాల్గొన్నారు.

## కరుణ, ధర్మానికి ప్రతీక గోశాల

### వీర హనుమాన్ గోశాల ప్రారంభోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్





**జీడిమెట్ల వెలుతురు జూలై 06:**
ఆదివారం రోజున 132 – జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామంలో వీర హనుమాన్ దేవాలయం ఆవరణలో నిర్వహించిన గాయత్రి హోమం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మరియు నూతనంగా నిర్మించిన గోశాల షెడ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరుణ, ధర్మానికి ప్రతీక గోశాల అని, గోశాల అభివృద్ధికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కదాతకు నా అభినందనలు అని, వీర హనుమాన్ గోశాల అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వీర హనుమాన్ గోషాల నిర్వహకులు మోహన్, నరేష్, మనోజ్ పటేల్, సురేష్ పటేల్, దీప్తు బాయ్, గుణవంతు భాయ్, చమరం సిరివి, మంగళం సిరివి, రామచందర్ సుతార్, స్థానిక టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధి రాములు, సుధాకర్ గౌడ్, కాలే నగేష్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, ఆటో బలరాం, బీరప్ప, బాల మల్లేష్, శ్రీకాంత్, మోహన్, విజయ్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ చేతుల మీదుగా "లూమన్ స్టూడియో" ప్రారంభోత్సవం





**జీడిమెట్ల వెలుతురు జూలై 06:**
ఆదివారం రోజున 132 – జీడిమెట్ల డివిజన్ ప్రాగా టూల్స్ కాలనీ నందు అభిషేక్, రాకేష్, ఆశితోష్ ల నిర్వహణలో నూతనంగా ఏర్పాటు చేసిన లూమన్ స్టూడియో ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది మనలోని మేధో సంపత్తిని, మనలోని హావభావాలను తెలియజేసేదని గొప్ప కల అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, యేసు, బిఎస్ఆర్ నాని తదితరులు పాల్గొన్నారు.

## నాయీ బ్రాహ్మణులు - పురాతన వైద్యులు..

# ఆధునిక రాజకీయం ఎందుకు దూరం?

భారత దేశపు సామాజిక నిర్మాణం అనేక వర్గాలతో, వృత్తుల ఆధారంగా ఏర్పడిన సమాజాలతో విస్తృతంగా ఏర్పడింది. అటువంటి వృత్తి ఆధారిత వర్గాల్లో "మంగలి" వార్లు లేదా నాయి బ్రాహ్మణులు ఒక ప్రత్యేక స్థానాన్ని పొందినవారు. వీరిని సామాజిక వైద్యులుగా, శరీర శుద్ధి, ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషించే వారిగా చూసేవారు. ఈ వ్యాసంలో మంగలి సమాజం యొక్క చరిత్ర, వారి వృత్తి ప్రాధాన్యం, గౌరవ స్థానం, సామాజిక సేవల అవధానం, మారిన కాలంతో వచ్చిన పరిణామాలు మరియు నేటి పరిస్థితుల్లో వారి స్థితిగతులను విశ్లేషించుదాం. మనిషి సమాజంలో శరీర శుభ్రతకు, కేశాలంకారానికి ప్రాధాన్యత ఉన్నదే కాదు, అది ఒక సంస్కృతిగా మారింది. మంగలి వృత్తికి సంబంధించిన మూలాలు హరప్పా–మొహెంజోదారో నాగరికతల వరకూ వెళ్తాయని కొంతమంది చరిత్రకారుల అభిప్రాయం. ఆ పురాతన నగరాల్లో దుర్మాసాలు, రేజర్లు (గడ్డం గీయడానికి ఉపయోగించే పరికరాలు) లాంటి వస్తువులు లభించడం దీన్ని మద్దతిస్తుంది. అటు వేదకాలంలోనూ, రాజసభల్లోనూ రాజుల శరీర సంరక్షణకు ప్రత్యేక సేవకులుగా పనిచేసే వారు ఉండేవారు."నాయి బ్రాహ్మణ" అనే పదంలో రెండు విభిన్న భావాలు ఉన్నాయి – "నాయి" అంటే బార్బర్, "బ్రాహ్మణ" అంటే గౌరవస్థానం కలిగిన వ్యక్తి. మంగలివారిని కేవలం కేశాలంకార సేవకులుగా కాకుండా, పండితులతో సమానంగా పరిగణించడం ఈ పద ప్రయోగం ద్వారా తెలుస్తుంది. ఎందుకంటే వారు వివాహాలు, శుభకార్యాల్లో శరీర శుద్ధి (తల నూలు, గడ్డం ట్రిమ్, నూనె మర్ధన) వంటి ముఖ్యమైన క్రియల్ని నిర్వహించేవారు. మంగలి వారు కేవలం గడ్డం గీసే వ్యక్తులు కాదు. వారు ఆయుర్వేదం, మర్దన విద్య, నూనె మర్ధన, శరీర పరిశుభ్రత, మంట పట్టిన గాయాలకు చక్కగా మసి లేదా చెరకు రసం రాసే విధానం వంటి అనేక స్వదేశీ ఆరోగ్య పద్ధతులను ఉపయోగించేవారు. గ్రామీణ భారతంలో వారి సేవలు చాలా అవసరమయ్యేంతగా ఉండేవి. గ్రామాల్లో దంతవ్యాధులు, తలనొప్పులు, మోకాళ్ళ నొప్పులు వంటి చిన్నచిన్న ఆరోగ్య సమస్యల పరిష్కారంలో మంగలివారి దగ్గరకి వెళ్లేవారు. వీరు అన్ని వర్గాల వారికి సమానంగా సేవలందించే వారు. ఈ కారణంగా వారికి సమాజంలోని ప్రతి ఇంట్లో ఆత్మీయత ఉండేది. వీరే పెళ్లిళ్లకు ముందు వరుడి, వధువు తల నూలు కార్యక్రమం నిర్వహించే వారు. పుట్టిన రోజు, శుభకార్యాల్లో మొదటి స్వాగతం వీరి చేతులదే. ఈ తరహాలో, వారి సేవలు కేవలం ఆరోగ్య పరంగా కాక, మానవ సంబంధాల పరంగా కూడా కీలకమవుతాయి. కాలక్రమంలో మంగలి వారి వృత్తి ఓ నైపుణ్యంగా కాక ఒక నిమ్న వర్గత భావనతో ముడిపడి చులకనకు గురైంది. మొట్టమొదట బిరుదుగల వృత్తిగా ఉన్న ఇది బ్రిటిష్ పాలనలో వర్గీకరణతో "కెవలం గడ్డం గీసేవాళ్ళు" అనే భావనకు పరిమితమైంది. అటుపైన, ఆధునిక సౌందర్యశాలలు (సెలూన్లు), కొత్త తరహా ఫ్యాషన్లు, కార్పొరేట్ సర్వీసులు రావడంతో వారి సంప్రదాయ వృత్తికి పతనదశ వచ్చింది. పురాతన సంప్రదాయ సేవల పట్ల నేటి యువత అపరిమితమైన గౌరవం కలిగి ఉండకపోవడం వల్ల, మంగలి యువత ఉద్యోగ, ఉపాధి విషయంలో కష్టాలు ఎదుర్కొంటున్నారు. వారి వృత్తిని ఆటవికమైనదిగా, పురాతనమైనదిగా కొందరు చిత్రీకరించడం, ఇతరుల కంటే తక్కువగా చూడడం వల్ల వారిలో నైరాశ్యం పెరుగుతోంది. ఇతర వృత్తివర్గాలు తమ సమాజాలను సంఘటితంగా రాజకీయంగా ముందుకు నడిపించినప్పటికీ, మంగలివారి సంఘాలు సమర్థంగా ప్రాభల్యం పొందలేకపోయాయి. వీరి జనాభా గణనలో స్పష్టత లేకపోవడం, ఓటు బ్యాంకులుగా గుర్తింపు రాకపోవడం, నాయకత్వాల లోపం వంటివి ప్రధాన కారణాలు. భారతీయ సంస్కృతిలో మంగలివారి పాత్రను గౌరవించాల్సిన అవసరం ఉంది. ప్రాచీన వైద్యులుగా, సామాజిక ఆరోగ్య సేవకులుగా, కుటుంబ సంస్కృతిని రక్షించే వారిగా వీరి సేవలకు గౌరవం ఇవ్వాలి. ప్రభుత్వం వారిని బీసీ జాబితాలో స్పష్టంగా గుర్తించి, ఉపాధి అవకాశాలు, వ్యాపార వృద్ధికి రుణాలు, ప్రత్యేక శిక్షణా కేంద్రాల ఏర్పాటుతో మంగలివారి జీవన ప్రమాణాన్ని పెంచాలి. ఈ వృత్తిలో ఉన్న యువతకు సెలూన్ రంగంలో ఆధునిక శిక్షణ, హెయిర్ స్టైలింగ్, బ్యూటీ సర్వీసుల్లో అంతర్జాతీయ ప్రమాణాలు నేర్పాలి. మంగలివారి వృత్తిని ఒక కళగా, ఓ నైపుణ్యంగా గుర్తించి ప్రభుత్వ శిక్షణా పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలి. వారి వారసత్వాన్ని వినూత్నంగా ప్రచారం చేసి, అపమానకర దృష్టికోణాలను తొలగించాలి. వీరికి ప్రత్యేకమైన కళలు, పాటలు, వాద్యాల వాడకం ఉండేది. పెళ్లిళ్లలో వీరే మేళం వాయించే వారు. గ్రామీణ సంస్కృతిలో వీరి పాటలు, వేషధారణ, బతుకమ్మ, బోనాలు వంటి పండుగల్లో వారి పాత్ర బలంగా ఉండేది. ఈ సంప్రదాయాలను సాంకేతికంగా డాక్యుమెంట్ చేసి భవిష్యత్తు తరం కోసం భద్రపరచాలి. తెలంగాణలో మంగలివారి హక్కుల కోసం కొన్నిచోట్ల సంఘాలు ఉద్యమాలు చేస్తున్నా, రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర సమాఖ్య స్థాయి సంస్థలు లేకపోవడం వల్ల పెద్దగా గుర్తింపు రాలేదు. మరికొన్ని ప్రాంతాల్లో వృత్తి మానేసి ఇతర ఉపాధుల వైపు మంగలివారు వెళ్లిపోతున్నారు. ఇది వారసత్వ విరామానికి దారితీయొచ్చు. అందుకే వీరి ఉద్యమాన్ని నూతన మాధ్యమాల్లో ప్రచారం చేయాలి. మంగలివారు ఏకకాలంలో శరీర సంరక్షకులు, గ్రామ వైద్యులు, కుటుంబ మిత్రులు. వారికి ఉన్న చారిత్రక ప్రాధాన్యతను గుర్తించి, ఆధునికతతో సమన్వయం చేసుకునే విధానాన్ని అలవర్చుకోవాలి. వారి వృత్తిని కలంకంగా చూసే మానసికతను రూపాంతరం చేయాలి. వారు నైపుణ్యాన్ని తల్లి తరపు పుణ్యమంటూ తలచే స్థాయిలో గౌరవించాల్సిన సమయం ఇది. మంగలివారు కేవలం ఒక వృత్తి నిర్వాహకులు కాదు. వారు ఆరోగ్య సంరక్షణ, సమాజ సంక్షేమం, కష్టకాల సేవలలో నిండు పుట్టగొడుగుల్లా నిలిచినవారు. అలాంటి వారిని చులకనగా చూడక, వారిని "నాయి బ్రాహ్మణులు"గా గౌరవించాల్సిన బాధ్యత సమాజానిదే కాదు, ప్రభుత్వానిదీ. వంశపారంపర్యంగా వచ్చిన ఈ నైపుణ్యాన్ని, సంస్కృతిని గౌరవించటం ద్వారా మన పురాతన నాగరికత పునర్నిర్మాణానికి తోడ్పడవచ్చు. ఇకతెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా దేశవ్యాప్తంగా ఉన్న నాయి బ్రాహ్మణులు (మాండవికులు/హజాములు/బార్బర్లు) అనేక తలంపుల మధ్య తమ రాజకీయ గుర్తింపును సాధించుకునేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉన్నారు. ఆచార పరంగా పండితుల సమక్షంలో పూజలకు సహాయంగా ఉండే వీరు, కులవృత్తి ఆధారంగా సమాజంలో ప్రత్యేక స్థానం కలిగి ఉన్నప్పటికీ, రాజకీయంగా మాత్రం తక్కువ ప్రాధాన్యతతో కొనసాగుతున్నారు. ప్రతిష్టాత్మక కులాల్లో ఒకటిగా చర్చకు వస్తున్నప్పటికీ, నాయి బ్రాహ్మణులకు పార్టీల వద్ద సరైన ప్రాతినిధ్యం లేదు. రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ఈ వర్గానికి చెందిన నాయకులు అరుదుగా మాత్రమే, రాజకీయ పార్టీలు బీసీ సామూహిక ఓటు బ్యాంకుగా చూస్తున్నప్పటికీ, ఇందులోనూ ప్రభావవంతమైన ఉప కులాలకు మాత్రమే అవకాశం ఇస్తున్నాయి. నాయి బ్రాహ్మణులు, వారి సంఖ్య దాదాపు 3–5మాత్రమే ఉన్నా, ప్రత్యేక గుర్తింపు లేకపోవడం వేదనకరం. ఇకతెలంగాణలో 'తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం', 'జాతీయ నాయి బ్రాహ్మణ సంఘం' వంటి సంస్థలు రాజకీయ రిజర్వేషన్లను అమలు చేయాలని, ఈ వర్గానికి రాజకీయ నియోజకవర్గాల్లో ప్రాతినిధ్యం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి. ఉద్యోగాలు, కార్పొరేషన్లలో చైర్మన్ పదవులు, ఎమ్మెల్సీ కోటాల్లో సీట్లు కోరుతున్నారు. అయితే, అధిక శాతం పార్టీలు ఈ వర్గాన్ని సమగ్రంగా సమర్థించడంలో విఫలమయ్యాయి. తెలంగాణలో గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించింది. కొన్ని రాష్ట్రాల్లో నూతన పథకాల ద్వారా నాయి బ్రాహ్మణుల ఆధారిత నూతన ఉద్యోగ అవకాశాలను ప్రోత్సహించారు. కానీ ఇది వ్యక్తిగత పునరావాసం మాత్రమే, రాజకీయ గుర్తింపుకు మాత్రం దూరంగా ఉంది. ఈ వర్గం చైతన్యవంతంగా సంఘటితమై రాజకీయ పార్టీలపై ఒత్తిడి తెచ్చే విధంగా ఉద్యమించాలి. బలమైన నేతల ఎదుగుదలకు వేదికలు తయారుచేయాలి. బీసీ ఓటు రాజకీయాల్లో నాయి బ్రాహ్మణుల స్వరం వినిపించాలంటే, సంఘీభావంతో ఉద్యమాలు అవసరం. తమ సమస్యలు, అభ్యర్థనలు స్పష్టంగా నైతికంగా మేనిఫెస్టోల్లో పొందుపరిచేలా పార్టీలను ప్రేరేపించాల్సిన అవసరం ఉంది. నాయి బ్రాహ్మణులు సామాజిక సేవలో అగ్రగాములై ఉన్నప్పటికీ, రాజకీయ గుర్తింపు కోసం వారి పోరాటం ఇంకా కొనసాగుతోంది. ఈ వర్గానికి న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించడానికి పార్టీలు, ప్రభుత్వాలు ఆలోచన మార్చుకోవాలి. అప్పుడే వాస్తవమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుంది.



మన్నారం నాగరాజు

## బిల్లా "చాయ్ బంక్" ను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**జీడిమెట్ల వెలుతురు జూలై 06:**
ఆదివారం రోజున 132 –జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరాబాద్ లోని ఎస్.ఎన్.రెడ్డి ఎంక్లెవ్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన "బిల్లా ఛాయ్ బంక్" ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శారీరక – మానసిక ఒత్తిడికి గురైన ప్రతిసారి కొంత ఉపశమనాన్ని ఇచ్చేది చాయ్ అని, కాలాలకతీతంగా అన్ని కాలాలలో నడిచే ఏకైక వ్యాపారం చాయ్ వ్యాపారమేనన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధి రాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, అనిల్, కాలే నగేష్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, యేసు, పులి మహేష్, ఆటో బలరాం, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.










## కాలనీ సంక్షేమ సంఘాలలో యువతరం భాగస్వామ్యం అవసరం

### - బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**గాజులరామారం వెలుతురు జూలై 06:**
ఆదివారం రోజున 125 – గాజులరామారం డివిజన్ మెట్ కాని గూడ, కృష్ణ మహాలక్ష్మి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో పదిరోజులకు ఒకసారి త్రాగునీటి సరఫరా జరుగుతుందని ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఫోన్ లో అధికారులతో మాట్లాడుతూ కాలనీలో నీటి ఎద్దడి సమస్య లేకుండా త్రాగునీటిని సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కాలనీ అభివృద్ధిలో యువతరం భాగస్వామ్యంతో వేగవంత అభివృద్ధి సాధ్యమని, సంక్షేమ సంఘాలు ప్రజాప్రతినిధులకు – ప్రజలకు మధ్య వారధిగా ఉండాలన్నారు. అదేవిధంగా గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో వేలాది కోట్లతో అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గ అభివృద్ధిలో వెనుకడిగేసే ప్రసక్తే లేదని, కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని అభివృద్ధిలో అగ్రపదాన నిలపడమే తన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అధ్యక్షులు బి.అరుణ్ కుమార్, ఉపాధ్యక్షులు రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.వి.రమణ, సంయుక్త కార్యదర్శి వి.రమేష్, కోశాధికారి జి. నందీష్ కుమార్, ముఖ్య సలహాదారులు నాగరాజు, అనిల్, వంశీ, చంద్రపాల్, రాహుల్ రెడ్డి, సెల్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# వనమహోత్సవం ఆకుపచ్చని తెలంగాణకి అడుగులు




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి... అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ సారథ్యంలో ప్రజా ప్రభుత్వం యావత్? రాష్ట్రాన్ని ఆకుపచ్చగా మార్చే బృహత్తర కార్యక్రమం వనమహోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతుంది. మొక్కల పెంపకం కోసం ప్రత్యేకంగా పరిశోధనలు జరిగే ప్రాంతమైన రాజేంద్రనగర్? వ్యవసాయ యూనివర్సిటీని ఇందుకోసం ఎంపిక చేసింది. అగ్రికల్చరల్? యూనివర్సిటీలో వనమహోత్సవం కార్యక్రమాన్ని ఈరోజు(సోమవారం, 07-07-2025) సీఎం రేవంత్, మంత్రి సురేఖ అధికారికంగా మొక్క నాటి ప్రారంభించనున్నారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పీసీసీఎఫ్? డాక్టర్? సువర్ణ, అగ్రి యూనివర్సిటీ వైస్? ఛాన్సలర్? అల్దాస్? జానయ్య ఇందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వనమహోత్సవానికి అటవీ శాఖ ఉన్నతాధికారులు, సిబ్బంది కొన్ని నెలల నుండి తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వంలోని ఇతర శాఖ ఉన్నతాధికారుల సమన్వయంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ప్రణాళికలు రూపొందించారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో మొక్కలు నాటే నాటేందుకు సిద్ధమైయ్యారు. ఈ ఏడాదిలో వనమహోత్సవంలో రాష్ట్ర వ్యాప్తంగా 18.02 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగడం స్వాగతనీయం. సాధారణంగా మొక్కలు నాటడం... చెట్లను పెంచడం... మన సంస్కృతి, సాంప్రదాయంలోనే ఉన్నది. అందుకే మన పెద్దలు వృక్షో రక్షతి రక్షితః అని చెబుతుంటారు. మొక్కలు నాటి... చెట్లను మనం కాపాడితే... చెట్లు మనల్ని కాపాడుతుంది. ఇది జగమెరిగిన సత్యం. మొక్కల పెంపకం, వాటి పరిరక్షణ ఆవశ్యకత అందరికీ తెలియాలనే ఉద్దేశ్యంతో, జనంలో చైతన్యం రావాలని వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నది. పర్యావరణ పరిరక్షణ, జీవజాలం మనుగడకు చెట్లు, మొక్కలే ఆధారం. జీవజాలానికి, వనాలకు విడదీయరాని సంబంధం ఉంది. అలాంటి మొక్కలు, చెట్లను కొంతమంది తమ స్వలాభం కోసం నాశనం చేస్తూ... తమ ఉనికిని తామే ప్రశ్నార్థకం చేసుకొంటున్నారు. ఇది ఎంతమ్రాతం సహేతుకం కాదు. ప్రకృతి మాత్రమే శాశ్వతమైనదనే సత్యాన్ని గుర్తిస్తే, మానవ మనుగడకు ఆధారంగా నిలుస్తున్న అడవులను జాగ్రత్తగా కాపాడుకునేలా మనమంతా ఉద్యమించాలి. ప్రకృతిని సంరక్షిస్తూ, ప్రకృతితో మమేకమై జీవించడంలోనే అర్థవంతమైన జీవితం ఉందని అందరూ గుర్తించాలి. పట్టణీకరణ, పరిశ్రమల స్థాపన, ప్రాజెక్టుల నిర్మాణం, పోడు వ్యవసాయం, గృహాల నిర్మాణం వంటి కారణాలతో చెట్లు నానాటికీ అంతరించి పోతున్నాయన్నది భయంకరమైన సత్యం. భూవిస్తీర్ణానికి అనుగుణంగా అడవుల విస్తరణ లేకపోవడంతో గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో కఠిన సమస్యలు రానున్న రోజుల్లో ఎదుర్కొంటాం. పర్యావరణంలో సమతుల్యత లోపించి విపత్తుల బారిన పడుతాం. చెట్లను కాపాడుకుంటేనే వన్య ప్రాణులకు బాగుంటాయి... జీవవైవిధ్యం కూడా వర్ధిల్లుతుంది. ప్రజా ప్రభుత్వం చేపట్టే చర్యలకు ప్రజలు కూడా తమవంతు సహకారం అందిస్తేనే మొక్కల పెంపకం, చెట్ల పరిరక్షణ మరింత వృద్ధి సమోదవుతుంది. ఇందుకోసం ప్రజలు అందరూ కలిసి రావాలని ప్రజలకు పిలుపునిస్తున్న అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. తెలంగాణలో 24.05 శాతం ఉన్న అడవుల విస్తీర్ణాన్ని జాతీయ అటవీ విధానం ప్రకారం 33 శాతానికి పెంచే దిశగా కార్యాచరణను తన శాఖ ఉన్నతాధికారులతో మంత్రి సురేఖ అమలు చేస్తున్నారు. గతంలో కాంగ్రెస్? ప్రభుత్వం ప్రచారం చేసినట్టు... వృక్షో రక్షిత రక్షితః నినాదాన్ని బలంగా ప్రజల్లోకి మళ్ళీ తీసుకెళ్ళాల్సిన అవసరం ఉంది. ఈ ఏడాది తలపెట్టబోయే వనమహోత్సవ కార్యక్రమం వంద శాతం విజయవంతం అవుతుందని విశ్వాసం సర్వత్రా వ్యక్తం అవుతుంది. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో నాటాలని అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇక ఈ ఏడాది మొక్కల పెంపకం టార్గెట్ 18.02 కోట్లుగా ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా అధికారులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని పెద్ద ఎత్తున విజయవంతం చేస్తున్నారు. ఈ ఏడాది వనమహోత్సవం విజయవంతం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా 14,355 నర్సరీలలో 20 కోట్ల మొక్కలు సిద్ధంగా ఉన్నాయి.

వనం నుంచి జనంలోకి... సామాజిక సంవృద్ధి వనమహోత్సవం కార్యక్రమంను గత ప్రభుత్వం కూడా నిర్వహించింది. కానీ, ఈ దఫా రేవంత్?, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న తీరుతెన్నులు ప్రశంసానీయంగా ఉన్నాయి. సర్వత్రా ఇదే అభిప్రాయం వ్యక్తం అవుతున్నది. ఎందుకంటే, గతంలో ఈ కార్యక్రమాన్ని హరితహారం అంటూ అప్పటి పాలకులు ఊదరగొట్టారు. చేసేది గోరంత అయితే... కొండంత ప్రచారం కల్పించుకున్నారు. కానీ, వాస్తవాలు నిశితంగా పరిశీలిస్తే... వాస్తవానికి వారు వెల్లడించిన అంచనాలకు.. నక్కకి నాగలోకానికి ఉన్న తేడా కనిపించాయి. అయితే, ఈ సారి ప్రజా ప్రభుత్వం మాత్రం... ఈ వనమహోత్సవం కార్యక్రమాన్ని కొన్ని సామాజికవర్గాలను ఆర్థికంగా సంవృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా... ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించేందుకు ప్రణాళికలు పూర్తి చేసింది రేవంత్? సర్కారు. ఈ చర్య వల్ల రాష్ట్రంలోని గౌడ కులస్తులకు ప్రత్యేకంగా లబ్ధి జరగనుంది. వారంతా ఈ విషయంలో హర్షం వ్యక్తం చేయడం గమనార్హం. అటవీ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవతో... ఈ సారి వనమహోత్సవంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారిని గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వాలని తొలి సారిగా నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ పరిణామం అటు అటవీ శాఖలో ఇటు పంచాయతీరాజ్, మున్సిపల్ ఉద్యోగవర్గాల్లో మరింత ఉత్సాహం నింపుతుందన్న అభిప్రాయం వ్యక్తం అవడం మనమంతా గుర్తించాల్సిన ఆవశ్యకత ఉంది.



సాగర్ వనపర్తి

## జనం మెచ్చిన నేత, కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కు పలు ఆహ్వానాలు, వినతులు





**కుత్బుల్లాపూర్ వెలుతురు జూలై 06:**
ఆదివారం రోజున కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, గత పన్నెండేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరుస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామన్నారు.

## అనుమతులు లేకుండా మాల్ ప్రాక్టీస్ ను ప్రోత్సహిస్తున్న యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు జూలై 06:**



ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులను మభ్య పెట్టి ఇంటర్ పాస్ చేయిస్తామని డిగ్రీ సర్టిఫికెట్ కూడా ఇస్తామని కర్ణాటక స్టేట్ ఓపెన్ ఇంటర్ ఎగ్జామ్స్ వారు రాంనగర్ లోని ఒక బిల్డింగును అద్దెకి తీసుకొని విద్యార్థుల దగ్గర వేల రూపాయలు వసూలు చేస్తూ మాల్ ప్రాక్టీస్ చేస్తుండగా వివిధ సంఘాల ఆధ్వర్యంలో వెళ్లి అడ్డుకొని సంబంధిత అధికారులకు మరియు పోలీస్ శాఖ వారికి ఫిర్యాదు చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాదుగా లింగం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధంగా కర్ణాటక రాష్టానికి చెందినటువంటి ఓపెన్ స్కూల్ పరీక్షలు నిర్వహిస్తున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్ ఎంఎస్ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మహేష్ పాల్గొన్నారు

## ఖేడ్ అభివృద్ధికి రింగ్ రోడ్డు కీలకం

### జగన్నాథ్‌పూర్ - బాణాపూర్ మధ్య లింకు రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా.పట్లోళ్ల సంజీవరెడ్డి

**వెలుతురు నారాయణఖేడ్ జూలై 6:**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణ అభివృద్ధి దృష్ట్యా రింగ్ రోడ్డులు కీలకంగా మారనున్నాయని, పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆధునిక రవాణా సదుపాయాల కల్పన కోసం కృషి చేస్తున్నామని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన జగన్నాథ్‌పూర్ – బాణాపూర్ శివారులో లింక్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే, "ఈ రోడ్డు వల్ల రైతులకు, పట్టణ ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగవుతుంది. రింగ్ రోడ్డుతో భవిష్యత్తు తరాల అవసరాలను తీర్చగలమని విశ్వసిస్తున్నాం," అని తెలిపారు. ఈ రహదారి నిర్మాణానికి జాతీయ ఉపాధి హామీ పథకం ( ఎన్.ఆర్.ఈ.జి.ఎస్) కింద నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు. అలాగే, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇది ఆర్థిక, సామాజికంగా ఉపయుక్తంగా మారుతుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీఎస్ వీరశెట్టి, నరేష్ యాదవ్, విజయ్ కుమార్, అడివి అప్ప, విట్టల్, ప్రతాప్,



రమేష్, రాజప్ప తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక రైతులు ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం చేశారు.

## జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి ని పూలతో ఘనంగా నిర్వహించిన మనోహరాబాద్ బిజెపి నాయకులు



**మనోహరాబాద్ వెలుతురు జూలై 06:**
ఒకే దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాగాలు, రెండు చట్టాలు చెల్లవంటు నినదించిన స్వాతంత్ర సమరయోధులు భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు లిడా,, శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి జయంతి సందర్భంగా మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల కేంద్రంలో ఆ మహనీయుని జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మనోహరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శిలు కరాటే మల్లేష్ ముదిరాజ్,వెంకటోళ్ల సాయి కిరణ్ గౌడ్,జిల్లా నాయకులు పురం మహేష్ ముదిరాజ్ గారు, కొల్తూరి నరేష్ గౌడ్, కుంట మహేష్ ముదిరాజ్, హరిబాబు గౌడ్, మామిండ్ల ప్రణయ్, మండల ఉపాధ్యక్షులు ముయ్యడి కిరణ్ కుమార్, చర్లపల్లి రాజేష్ గౌడ్, సాధు



సత్యనారాయణ ముదిరాజ్, చాకలి మల్లేష్, టౌన్ అధ్యక్షులు సందా శ్రీశైలం యాదవ్, కొత్తూరి మల్లేష్ ముదిరాజ్,మండల కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్,ఎర్ర కృష్ణ, బూత్ కమిటీ అధ్యక్షులు చాపల విజయ్ ముదిరాజ్, ఇరక్క గోపాల్, వడ్డేపల్లి ఆంజనేయులు ముదిరాజ్, రితేష్ ముదిరాజ్,సందా ప్రవీణ్ యాదవ్, చల్ల నరేందర్, పిట్ల ఆంజనేయులు,మూల శ్రీశైలం,భాస్కర్ యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ మంచి గిరీష్,మండల నాయకులు రచ్చ శ్రీకాంత్, ఏమా నాగరాజు సున్నం అశోక్,నాగు ముదిరాజ్,ప్రేమ్ కుమార్,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు



## క్రీడలకు చేయూత...

**కూకట్ పల్లి జూలై 6 వెలుతురు:**
క్రీడల అభివృద్ధి కి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. ఆదివారం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి ఎమ్మెల్యే క్రీడా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీలో యూత్ పిల్లలకు క్రీడా సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్నారుల కోసం క్రీడా సామగ్రిని పంపిణీ చేస్తున్నామని, దీంతో స్థానిక చిన్నారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందనీ సద్వినియోగం చేసుకుని క్రీడలో నైపుణ్యం సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం అధ్యక్షులు పురేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు క్రీడలు ఎంతో ముఖ్యమని వారి అవసరాలకు క్రీడా సామాగ్రి ఎమ్మెల్యే అందజేయడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే కి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సూర్యనారాయణ, శ్రీధర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, జి.ప్రసాద్, యూత్ కమిటీ సభ్యులు భార్గవ్, నందు, రిత్విక్ సాయి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాప్ స్కాలర్షిప్ పోటీలకు ఎంపికైన రెడ్డి రిత్విక్.

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 06**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని అశోక్ నగర్ కు చెందిన రెడ్డి రిత్విక్, క్యాపు స్కాలర్షిప్ కు, ఎంపికయ్యాడు. స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న రెడ్డి రిత్విక్, పూణే లోని భారత క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్, క్రికెట్ అకాడమీ స్కాలర్షిప్ ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ఇటీవల పూణేలో ఇర్ఫాన్ పఠాన్ క్రికెట్ అకాడమీ లో జరిగిన అండర్ 14 పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి క్యాప్ స్కాలర్షిప్ కు ఎంపికయ్యాడు. రిత్విక్ మరో మూడు మ్యాచుల్లో ఆడవలసి ఉంటుందని, ఈ మూడు మ్యాచ్లో ప్రతిభ కనబరిస్తే, రెండు లక్షల రూపాయల, స్కాలర్షిప్ పొందడానికి అర్హుడు అవుతాడని నిర్వాహకులు తెలిపారు.

## ఎక్కడ అవినీతి, అక్రమాలు, లంచగొండి వేధింపులు ఉన్నా మమ్మల్ని సంప్రదించండి

- ఐ.హెచ్.అర్.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కళావతి

**తూప్రాన్, వెలుతురు జులై 06:**
తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ అవినీతి, అక్రమాలు, లంచగొండి వేధింపులు ఉన్నా మమ్మల్ని సంప్రదించండి అని ఐ.హెచ్.అర్.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కళావతి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ( ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్) సమావేశానికి ఎంపీడీవో ఎన్.సతీష్ , ఐ హెచ్ ఆర్ ఎఫ్ నేషనల్ ప్రెసిడెంట్ కొంగర అనిల్ కుమార్, హైకోర్టు అడ్వకేట్, సభ్యులు జిల్లా స్థాయిలో జరిగినటువంటి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ప్రోగ్రాంలో ఐహెచ్ఆర్ఎఫ్ నేషనల్ ప్రెసిడెంట్ కొంగర అనిల్ కుమార్ హైకోర్టు అడ్వకేట్ చేతుల మీదుగా పి. కళావతి తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ గా, ఎన్ .ఐలయ్య మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట్, కామారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి 5 జిల్లాల అధ్యక్షుడిగా, బి.నర్సింలు మెదక్ జిల్లా జాయింట్ సెక్రెటరీగా,



బి.శ్రీకాంత్ మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్గా, ఎస్.యాదగిరి తూప్రాన్ మండల ప్రెసిడెంట్గా, ఐహెచ్ఆర్ఎఫ్ నేషనల్ ప్రెసిడెంట్ కొంగర అనిల్ కుమార్, చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది. వీరందరూ సదా ప్రజల హక్కులను కాపాడడానికి, ప్రజలను ఎంతగానో క్రైమ్ మరియు కరప్షన్ తో బాధపడుతున్న ప్రజలకు అండగా ఉంటామని ఎవరికైనా ఎలాంటి హక్కు పరంగా భంగం కలిగిన తమని ఆశ్రయించవచ్చని కోరారు.

# ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద




**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 06**

రాష్ట్రంలోని ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ఆదివారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలో గల పౌరసరఫరాల శాఖ గోదాములో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలకు సమర్థవంతమైన ప్రజాపాలన అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి



ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, సొంత స్థలం కలిగి ఉండి అర్హత గల వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేసి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు అందించడం జరుగుతుందని, చెన్నూర్ నియోజకవర్గంలో 12 వేల దరఖాస్తులు రాగా అర్హులందరికీ అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తుందని తెలిపారు. అక్రమ ఇసుక రవాణా, ఇసుక మాఫియా పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలోని ప్రజలకు త్రాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, నీటి కరువు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి బోర్ వెల్స్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని, ఈ క్రమంలో కోటపల్లి ప్రాంతానికి 5 బస్సులను నియోజకవర్గ శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి హాజరై 44 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఉచిత బస్సు పథకం ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో 5 లక్షల రూపాయల పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడంతో మరిన్ని రకముల వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గంలోని సోమనపల్లిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయుల నియామకం చేపట్టడం జరిగిందని తెలిపారు.




అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్, ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులందరికీ 3 నెలలకు సరిపడా సన్నబియ్యం ను ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమచేసి పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సి.సి. రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో 500 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం 423 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. కోటపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 5 లక్షల రూపాయల సి. ఎస్. ఆర్. (ఎస్. సి. సి. ఎల్.) 2024-25 నిధులతో ఏర్పాటు చేసిన సోలార్ ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. వన మహోత్సవం- 2025 కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషిచేసి పూర్తి స్థాయిలో సాధించాలని తెలిపారు. అనంతరం చెన్నూరు మండల కేంద్రంలోని చెన్నూర్ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల వైశాల్యంలో మాత్రమే ఇంటిని నిర్మించుకోవాలని, ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను సద్వినియోగం చేసుకొని నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. మార్కౌట్, బేస్మెంట్, లెంటల్, స్లాబ్ ఇతర నిర్మాణ దశలకు అనుగుణంగా లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా పైప్ లైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకుల ఏర్పాటు, నిర్వహణ అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ ప్రాంతానికి మంజూరు అయిన 4 ఆర్. టి. సి. బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించేందుకు ప్రభుత్వం అధికారుల సమన్వయంతో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో స్వయంగా 500 మొక్కలు నాటిన సింగరేణి సిఎండి ఎన్ బలరామ్

- **ప్రతి అడుగు పచ్చదనం నినాదంతో ముందుకు పోవాలని కోరిన చైర్మన్**
- **చైర్మన్ తో కలిసి మరో 500 మొక్కలు నాటిన**
- **సింగరేణి అధికారులు, ఉద్యోగులు, కార్మిక నాయకులు**
- **ఈ ఏడాది 45 లక్షల మొక్కలు నాటనున్నట్లు వెల్లడి**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 06**

రాష్ట్ర ప్రభుత్వ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రామగుండం -1 ఏరియాలో సింగరేణి సిఎండి ఎన్. బలరామ్ పార చేత పట్టుకొని స్వయంగా 500 మొక్కలు నాటి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. తెలంగాణ ట్రీ మ్యాన్ గా పేరు తెచ్చుకున్న ఎన్. బలరామ్ 2019 నుండి ఇప్పటి వరకు ఆయన సింగరేణి వ్యాప్తంగా 52 ప్రదేశాలలోస్వయంగా 19,570 మొక్కలను నాటగా అవి నేడు వనాలుగా పెరుగుతున్నాయి. ఆదివారం నాటి కార్యక్రమంలో ఆయనతోపాటు ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ఇంకా ఇతర అధికారులు, కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు కూడా పాల్గొని మరో 500 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని , ప్రతి అడుగు పచ్చదనం చేసేలా ప్రతి ఒక్కరూ తమకు గల ఖాళీ ప్రదేశాల్లో కనీసం మూడు మొక్కలను నాటాలని ,వాటిని పెంచాలని కోరారు. భావితరాలకు మన వారసులకు మనం ఆస్తులు ఇవ్వాల్సిన అవసరం లేదని మొక్కలను పెంచి వారికి అందిస్తే అదే గొప్ప ఆస్తి అని ఆయన పేర్కొన్నారు.సింగరేణి సంస్థ ఇప్పటికే 14 వేల హెక్టార్లలో ఏడు కోట్లకు పైగా మొక్కలను నాటిందని ,అవి నేడు పెద్ద వనాలుగా



పెరుగుతున్నాయి అన్నారు. కాబట్టి సింగరేణి ప్రాంతాలు ఇతర ప్రాంతాల కన్నా తక్కువ ఉష్ణోగ్రతలు కలిగి ఉంటున్నాయని, ఇది కేవలం మొక్కలు నాటడం వలన మాత్రమే సాధ్యపడిందన్నారు. కొత్త గనులు ప్రారంభిస్తున్నప్పుడు, రోడ్ల విస్తరణ సందర్భంగా అక్కడ ఉన్న వృక్షాలను తొలగించాల్సి వచ్చినప్పుడు వాటిని నరికి వేయకుండా వాటిని ట్రాన్స్ లోకేషన్ పద్ధతిలో వేరేచోటికి తీసుకెళ్లి తిరిగి నాటడం జరిగిందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు వ్యక్తిగతంగా ప్రథమ ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటుతూ వస్తున్నానని, తాను నాటిన మొక్కలు 40 మినీ వనాలుగా పెరగడం ఎంతోసంతోషంగా ఉందన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ ఈ ఏడాది 45 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకుందని ,ఇప్పటికే సుమారు ఐదు లక్షల మొక్కలు నాటడం జరిగిందన్నారు. అన్ని ఏరియాల్లో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఉధృతంగా చేపట్టాలని ఆయన కోరారు . ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ మాట్లాడుతూ ఒక సంస్థకు ఉన్నతాధికారిగా చైర్మన్ గా ఉన్న ఎన్. బలరామ్ స్వయంగా మొక్కలు నాటుతూ అందరికి స్ఫూర్తిదాయకంగా





నిలిచారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో సిఎంఓఎఐ అధ్యక్షులు బి. మల్లేష్, ఏఐటియుసి, డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ , ఏరియా ఉన్నతాధికారులు ఎజంట్స్ మేనేజర్లు, కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ ఐక్యత, దేశ ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడిన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ

**శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో కొనసాగుతున్న బిజెపి.....**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర..**

**కరీంనగర్ వెలుతురు జూలై 06:**

జాతీయ ఐక్యత, దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం పాటుపడిన మహానేత, భారతీయ జనతా పార్టీ మాతృ సంస్థ , జనసంగ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర కొనియాడారు . తిమ్మాపూర్ మండలం అలుగునూర్ 133,134 పోలింగ్ బూత్ అధ్యక్షులు జంగపల్లి వినయ్, చిందం అంజి ల ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలకు ముఖ్యఅతిథి హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర ముందుగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు . అనంతరం స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి కాలనీ చౌరస్తా, పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణ వద్ద 11 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ ఒక దేశంలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఇద్దరు ప్రధానులు కుదరదు అనే నినాదంతో శ్యామ ప్రసాద్ ముఖర్జీ భారతదేశ సమగ్రత , ఐక్యత కోసం చారిత్రక పోరాటం చేశారన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ త్యాగం , సిద్ధాంతాలు ప్రతి ఒక్కరిని స్ఫూర్తి నిస్తాయన్నారు. జమ్మూ కాశ్మీర్ ను భారతదేశంలో అంతర్భాగంగా మార్చేందుకు దేశాన్ని ప్రేరేపించి, ఒకే దేశం, ఒకే జెండా, ఒకే రాజ్యాంగం కోసం, 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడి బలిదానమైన యోధుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. దేశ రాజకీయాలు , విధానాలు, జాతి



ప్రయోజనాలు , విద్య, సాంస్కృతిక , జాతీయవాదం వంటి రంగాలలో ప్రత్యేక ముద్ర వేసిన గొప్ప నాయకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అన్నారు . శామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలతో బిజెపి ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. గత దశాబ్ద కాలంలో మోడీ సర్కార్ సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్ సబ్ కా వికాస్ సబ్ కా ప్రయాస్ అనే మంత్రాన్ని అనుసరించి ముందుకు కొనసాగుతుందన్నారు.వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా మోదీ సర్కార్ విజయవంత



పాలన 11 ఏళ్లుగా కొనసాగిస్తుందన్నారు .2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 11 ఏళ్లలో భారతదేశ దిశా దశ మార్చిందని , భారత వైభవాన్ని విశ్వ వేదికపై నిలబెట్టిందని , సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా, వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగిస్తుందని తెలిపారు. వాగ్దానాలన్నీ కార్యాచరణగా మార్చి, సంక్షేమం నుండి సంరక్షణ వరకు 11 ఏళ్ల కాలంలో, ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ తో నాయకత్వం అంటే ఏమిటో దేశానికి, ప్రపంచానికి ప్రధాని మోడీ చూపెట్టారని తెలిపారు. 370 ఆర్టికల్ , నోట్ల రద్దు , జీఎస్టీ , మేకిన్ ఇండియా , ఆత్మ నిర్భర్ లాంటివి మోడీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రక , సాహసోపేత నిర్ణయాలు దేశ భవిష్యత్తుకు కీలకంగా మారాయన్నారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు కొత్తూరి శ్రీనివాస్, 133,134 పోలింగ్ బూత్ అధ్యక్షులు జంగపల్లి వినయ్, చిందం అంజి, బండి స్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన రత్నం ప్రదీప్.



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 06**

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ, కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, చేసిన విజ్ఞప్తి మేరకు, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, ఆదేశాల మేరకు కాసిపేట మండలంలోని, 13 మంది లబ్ధిదారులకు 3 లక్షల 44, వేల5 వందల విలువ గల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కష్టాల్లో ఉన్న ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులను మంజూరు చేసినందుకు, రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను, ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని విద్యా రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

## - పిడిఎస్ యు నాయకుల డిమాండ్



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 06**

తెలంగాణ రాష్ట్రంలోని విద్యారంగంలో ఉన్న అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పి డి ఎస్ యు నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పిడిఎస్యు ఆధ్వర్యంలో దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి అభివృద్ధి చేయాలని, హాస్టల్ విద్యార్థులకు సొంత భవనాలు నిర్మించి కనీస సౌకర్యాలు కల్పించాలని, కామన్ స్కూల్ విద్యా విధానాన్ని అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఫీజుల నియంత్రణ అమలు చేయాలని, విద్యార్థులకు బకాయి పడిన స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కూల్ పాఠశాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలని, ప్రతి మండలంలో ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు పి, సికిందర్, కార్తీక్, శశికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహరం వేడుకలు



**మునుగోడు, జూలై 6 (వెలుతురు):**

మొహరం పండగను పురస్కరించుకొని మండలంలోని కొరటికల్ గ్రామంలో మాల మహానాడు జాతీయ అధికార ప్రతినిధి బేరి గురుపాదం తన కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా జరుపుకునే మొహరం పండుగను తమ గ్రామంలో ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నామని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా ఆనందోత్సాహాల మధ్య నిర్వహించామని,మంచి వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని,గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించమన్నారు. గ్రామమంతా శాంతి సౌభాగ్యంతో వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా ప్రార్థించామని పేర్కొన్నారు. సవారీలకు దట్టీలు కట్టి కొంత దూరం సవారిలు ఎత్తారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ రషీద్,బాబీమియా,చిలక రాజు శంకరయ్య,శిరగ మల్ల అంజయ్య,శనగోని శేఖర్,బోనగిరి నరసింహ, ఐతరాజు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం కోర్టులో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించడాన్నీ స్వాగతిస్తున్నాం

## - జాజుల లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు జూలై 06:**




దేశంలో అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టులో ఉద్యోగుల నియామకాలు పదోన్నతుల్లో ఎస్సీ,ఎస్టీల మాదిరిగా ఓబీసీలకు (ఇతర వెనుకబడిన తరగతులకు) కూడా రిజర్వేషన్లు కల్పిస్తూ సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.సుప్రీంకోర్టు చరిత్రలోనే మొదటిసారిగా ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించడం ఇది మొదటిసారి అని, ఓబీసీలకే కాకుండా దివ్యాంగులకు, స్వాతంత్ర సమరయోధులకు మాజీ సైనికులకు కూడా రిజర్వేషన్లు కల్పించడం నిజంగా అభినందనీయం, హర్షనీయమని అన్నారు. తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్.

## ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిభ చూపిన విద్యార్థులకు కోమటిరెడ్డి సుశీలమ్మ పౌండేషన్ ప్రోత్సాహకాలు





**గట్టుప్పల్ వెలుతురు జూలై 06:**
నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని పదో తరగతి లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు కోమటిరెడ్డి సుశీలమ్మ పౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రథమ బహుమతి రూపాయలు 15000, ద్వితీయ బహుమతి రూపాయలు 10000 తృతీయ బహుమతి రూపాయలు 7500 మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రోత్సహికంగా 180 మంది విద్యార్థులకు అందించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన 10వ తరగతి విద్యార్థులకు ప్రోత్సహితంగా ఈ కార్యక్రమము ప్రతి సంవత్సరం ఉంటుంది అన్నారు . గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని మంచి ఫలితాలను సాధించిన విద్యార్థులకు కొంత ఆర్థిక సపోర్ట్ అందించడం ద్వారా మిగతా విద్యార్థులకు ఆదర్శంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నామాపురం గ్రామానికి చెందిన విద్యార్థులకు అయితగోని కీర్తన కు 15వేల రూపాయలు, కంచుకట్ల గౌతమ్ కి 10000 రూపాయలు అయితరాజు రేణుక కు 7,500 బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ మహాలక్ష్మి దేవాలయం వైస్చైర్మన్ చిన్నగోని యాదయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి పురుషోత్తం రాజు చెరుకు నరసింహ తదితరులు పాల్గొని మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అదేవిధంగా సుశీలమ్మ పౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి గారికి ఎప్పుడు ఒక ధన్యవాదాలు తెలిపారు.

## జర్నలిస్టుల కోసం మంత్రిని కలిసిన ఇమంది ఉదయ్

**- ఇందిరమ్మ ఇళ్ళు తెల్ల రేషన్ కార్డులు మంజూరుకై విజ్ఞప్తి**

**- హామీ ఇచ్చిన మంత్రి పొంగులేటి..**



**భద్రాద్రి కొత్తగూడెం వెలుతురు జూలై 06:**
భద్రాద్రి కొత్తగూడెం లోని జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మరియు తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలని టియూడబ్ల్యూజే ఐజేయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం క్లబ్ లో సోమవారం నాడు జరిగిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో మంత్రిని కలిసి జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. జర్నలిస్టుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి త్వరలో ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు మరియు తెల్ల రేషన్ కార్డులు మొదలైన అన్ని సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు గుణ సురేష్ ఈశ్వర్ నరసింహారావు శివ సుధాకర్ సైదులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 72 నిమిషాల్లోనైనా చర్చకు రెడీ

**- అసెంబ్లీకి కేసీఆర్ ను తీసుకురా: డాక్టర్ సాగరపు**



**హైదరాబాద్, వెలుతురు జూలై 06:**
రైతుల కోసం ప్రభుత్వం ఏం చేసిందో చర్చించే అంశంలో కేటీఆర్ విసిరిన సవాలుకు టీపీసీసీ నేత డాక్టర్ ప్రసాద్ సాగరపు తీవ్రస్థాయిలో స్పందించారు. 72 గంటలు కాదు.. 72 నిమిషాల్లోనైనా తాము చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. సిరిసిల్ల, చింతమడక, తెలంగాణ భవన్, ప్రెస్ క్లబ్ ఎక్కడికైనా వస్తామని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు పెట్టాలని స్పీకర్కు లేఖ రాసి.. ప్రభుత్వ పనితీరుపై చర్చించేందుకు ప్రతిపక్ష నేత కేసీఆర్ను సభకు తీసుకురావాలని కేటీఆర్ను సవాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్య మంత్రిని ఆడిపోసుకోవడం కేటీఆర్కు పనిగా మారిందని, ఆయన మాటల్లో అక్కసు, కుళ్లు తప్ప మరేం ఉండవని అన్నారు. ప్రభుత్వ పని తీరుపై బహిరంగ చర్చకు తాము ఎప్పుడైనా సిద్ధమేనని స్పష్టం చేశారు.

## బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ ఛైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ కు తెలంగాణ లోక కళ్యాణార్థం ఆహ్వానం అందజేసిన ధూప దీప నైవేద్య అర్చక సంఘం

**వనపర్తి జిల్లా వెలుతురు జూలై 06:**



తెలంగాణ రాష్ట్రంలోని పాలకులు, కర్షకులు, కార్మికులు ప్రజలు సుభిక్షముగా ఉండాలని పాడి పంటలు అభివృద్ధి చెందాలని భగవంతుడిని ప్రార్థిస్తూ... ధూప, దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో "పంచకుండాత్మక చండీ, కుబేర, పాశుపథ మహా యాగం" శ్రీ తుల్జాభవన్ ధర్మశాల, టూరిస్టు హొటల్ ఎదురుగా, కాచిగూడ, హైదరాబాద్ లో 14-07-2025 (సోమవారం) నుండి 16-07-2025 (బుధవారం) వరకు జరిగే ఈ ఆహ్వానానికి బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ గారికి ఆహ్వానం అందజేసిన వనపర్తి జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు పీ.వీ లక్ష్మీకాంత ఆచార్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎం రవీందర్ రావు.

# వెలుతురు

# రాష్ట్ర బీసీ కార్యనిర్వాహకుల చైతన్య సదస్సు




**హైదరాబాద్ వెలుతురు జూలై 06:**
మన ఆలోచన సాధన సమితి (మాస్) ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 37 నియోజకవర్గాల నుండి 135 గ్రామాలకు చెందిన 540 మంది బీసీ కార్యనిర్వాహకుల చైతన్య సదస్సు నాగోల్ లోని మన ఆలోచన సాధన సమితి (మాస్) ప్రధాన కార్యాలయం లో వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు అధ్యక్షతన జరిగింది, ఈ కార్యక్రమనికి, రాష్ట్ర వ్యాప్తంగా మాస్ గ్రామ బాటలో జెండా ఆవిష్కరణ నిర్వహించిన బీసీ కార్యనిర్వాహకులు, బీసీ యువకులు, బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ కార్యనిర్వాహకులకు స్వాగతం తెలియజేస్తూ సంస్థ యొక్క లక్ష్యాలను, కార్యాచరణను వివరరించారు. మన ఆలోచన



సాధన సమితి సంస్థ యొక్క జెండా రంగులు, కాలచక్రం (లోగో) సంస్థకి నాగోల్ లో శాశ్వత కార్యాలయం 200 మంది కూర్చునే సౌకర్యం గల కాన్ఫరెన్స్ హాల్, బ్యాక్ ఆఫీస్ ఉన్న ఏకైక బీసీ సంస్థ అని వివరిస్తూ, పటిష్టమైన 54 మంది రాష్ట్ర కార్యవర్గ సభ్యులతో కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగిందని, దాని ద్వారా, ఏప్రిల్ 15, మాస్ ఆవిర్భావ సభ నుండి, కేవలం 2 నెలలో 37 నియోజకవర్గలలో, 135 గ్రామాలలో మాస్ జెండా ఎగరవేయడం గొప్ప విషయంగా, అభివర్ణించడం జరిగింది. తెలంగాణా లో ఉన్న అగ్రకుల పార్టీలకు బీసీలంటే చిన్నచూపు అని, అవి బీసీల పార్టీలు కావని, కావున అన్ని రంగాలలో బీసీలను అణిచివేయడం జరుగుతుంది అని తెలిపారు . తెలంగాణా రాష్ట్రంలో బీసీలను మన ఆలోచన సాధన సమితి (మాస్) రాజకీయంగా, సామజికంగా, ఆర్థికంగా, చైతన్యం పరుస్తూ రాజ్యాధికారం దిశగా తీసుకొని వెళుతుందని తెలియజేయడం జరిగింది. గ్రామాలలో ఉన్న బీసీ కులాలు ఏకమైతే తప్ప పెట్టుబడిదారుల (అగ్రకులాల) రాజకీయ నాయకులను నిలువరించలేం అని ఉద్ఘాటించారు.రాష్ట్రంలో 130 పైగా కులాలున్నప్పటికి ఒకొక్క గ్రామంలో కేవలం 10 నుండి 15 బీసీ కులాలు మాత్రమే ఉంటాయని, ఆయా బీసీ కులాలకు చెందిన వారిమి ఎవరికి వారిగ ఏ కులమైన బీసీలం మనమొకటనే ఆలోచన రేకెత్తించే లక్ష్యంగా భవిష్యత్తులో సర్పంచ్, ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎమ్మెల్యే ఎంపీ ఏ స్థానాలలో కూడా ఒక్క ఓసీ కూడా గెలవలేడనే విషయాన్ని మనసులలోకి ఎక్కించడం ద్వారా బీసీ లలో చైతన్యం తీసుకుని వద్దామని చైతన్య సదస్సు కు విచ్చేసిన కార్యనిర్వాహకులకు దిశా నిర్దేశం చేశారు. ఇంకా వక్తలు, మేధావులు రాష్ట్ర కమిటీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎవరూ డిమాండ్ చేయకపోయినా రాజ్యాధికారాన్ని గుప్పిట పెట్టుకున్న అగ్రవర్ణాలు అక్రమంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ లను దోచుకుతింటూ,విద్యా ఉద్యోగాలలో బీసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. బీసీ ల చైతన్యం రాజ్యాధికారమే లక్ష్యంగా జరుగుతున్న బీసీ ఉద్యమంలో నవ శకం మొదలైందని,ఈ యొక్క ఉద్యమంలో అందరూ భాగస్వాములు కావాలని, తద్వారా 2028 లో బీసీ లదే రాజ్యాధికారం అవుతుందని ముక్త కంఠంతో నినదించారు. బీసీలం ఇంకా రిజర్వేషన్ లు కావాలని కోరుకోవడం మాని అల్ప సంఖ్యాకులు రిజర్వేషన్ లు అడుక్కునేలా చేద్దామని, బీసీ రాజ్యాధికారం సాధించినప్పుడు అక్రమంగా తీసుకువచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను ఎత్తివేస్తామని తెలిపారు. కులవృత్తులు చేసుకునే బీసీ ల మధ్యన చిచ్చు పెట్టడం ద్వారా రాజకీయ లబ్ధి పొందుతున్న అగ్రవర్ణ పార్టీలు బీసీలను ఏ విధంగా నయవంచన చేయుచున్నరో అర్థమయ్యేలా వివరించారు,

భవిష్యత్తులో బీసీలవి కానీ పార్టీలు పెట్టే సభలకు, సమావేశాలకు, ర్యాలీలకు బీసీలు పాల్గొనకుండా కార్యాచరణ మొదలు పెట్టామని భవిష్యత్తులో సర్పంచ్ నుండి ఎంపీ వరకు ఏ పదవి ఐనా ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ లు కాని అన్ని స్థానాల్లో బీసీలే గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ రామ్ షెఫర్డ్, స్టేట్ ఆడిట్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ నూతనకంటి వెంకటేశ్వర్లు, ఫార్మాస్యూటికల్ పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వెంకటేశ్వర్లు,వ్యవస్థాపక సభ్యులు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గడ్డం నర్సింహ్మా గౌడ్, దొంత ఆనందం, పూస నర్సింహ్మా గంగపుత్ర, ఉపాధ్యక్షులు నేరెళ్ళ దేవేందర్, తడక యాదగిరి, గుండ్ల ఆంజనేయులు గౌడ్, కోరంగి దుర్గారాణి, విద్యాసాగర్ ముదిరాజ్, పంతంగి విఠలయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శులు బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, గోద మల్లికార్జున్ గౌడ్, అధికార ప్రతినిధులు మంగిళిపల్లి శంకర్ గంగపుత్ర ఆవుల వెంకట్ యాదవ్, సిలివేరు శంకర్ ప్రజాపతి , కోశాధికార్లు నాంపల్లి రవి ప్రజాపతి, వడ్డేపల్లి దశరథ్ సాగర్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు నక్కా కాశీనాథ్, చుక్కల సత్యనారాయణ గంగపుత్ర, ప్రచార కార్యదర్శులు పెద్దపూర బ్రహ్మయ్య, జక్కుల బాలరాజు యాదవ్, పెండెం లక్ష్మణ్ నేత కోంపోజు నరహరి చారి,శామల యాదగిరి వంశరాజ్, రాష్ట్ర కమిటీ సభ్యులు కేశవ్ గంగపుత్ర, మహంకాళి సదాశివుడు నేత, యారాల ప్రకాష్ రజక, దువ్వల శ్రీకాంత్ గంగపుత్ర ,మారోజు రాజు చారి, గోదా లింగస్వామి గౌడ్, కస్తూరి అశోక్, సుంచు శ్రీనివాస్ నేత, అందెపాటి రమేష్ నాయి, తిరందాసు రమేష్ నేత, దశరథ్ రజక, మరియు బీసీ మేధావులు, బీసీ కుల సంఘాల నాయకులు, బీసీ ఉద్యమ కారులు పాల్గొనడం జరిగింది.

## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ చట్టాలను వెంటనే రద్దు చెయ్యాలని సిపిఎం డిమాండ్




**హైదరాబాద్ వెలుతురు జూలై 06:**
ఆదివారం రోజున జరిగిన అంబర్ పేట్ జోన్ ఆఫీసులో జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం వెంకటేష్ మాట్లాడుతూ కేంద్రంలోకి మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గంపై తీవ్రమైన దాడి చేస్తూ ఉన్నాడు. బాబా సాహెబ్ అంబేద్కర్ కార్మికుల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తే. ప్రస్తుతం ఉన్న బిజెపి మోడీ నాయకత్వంలో ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల అయినా అంబానీ ఆదానిలా కోసం కార్మిక చట్టాలు మారుస్తూ కార్మికులకు హక్కు లేకుండా చేస్తున్నాడు. ఎనిమిది గంటల పని విధానం రద్దు చేసి 12 గంటలు పని చేయాలని కార్మికులపై ఒత్తిడి చేస్తున్నాడు. ప్రభుత్వ రంగంలోని రైల్వే, పోస్టల్, బ్యాంకింగ్, నవరత్నానీలో కంపెనీలైన 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ భర్తీ చేయకుండా తక్కువ వేతనాలతో కాంట్రాక్ట్ పద్ధతిలో పనులు చేపడుతూ ఎస్సీ ఎస్టీ బీసీల హక్కులపై దాడి చేస్తున్నాడు. ప్రపంచవ్యాప్తంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతా ఉంటే మన దగ్గర పెట్రోలు,డీజిల్, గ్యాస్,రేట్లు పెరుగుతున్నాయి. ఇవన్నీ ప్రజలకు అర్థం కాకుండా ఉండడానికే మత రాజకీయాలు చేస్తున్నారూ. కార్మికులకు, రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్లా చట్టాలని వ్యతిరేకిస్తూ జూలై 9వ తేదీన కార్మిక సంఘాల పిలుపును అందుకొని దేశవ్యాప్త సమ్మె లో పాల్గొని జయప్రదం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశాడు. ఈ సందర్భంగా మహేందర్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టడం జరిగింది. అంబర్ పేట్ లో సిపిఎం పార్టీ నిత్యం ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూసి పరివాహక ప్రాంత ప్రజల్ని ఇండ్లను కూల్చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం భూములు గుంజుకునే ప్రయత్నంలో భాగమే ఈ సుందరీ కరణ అని అన్నారు. ఈ సమావేశాల్లోనే నూతన కమిటీ ఎన్నిక జరిగింది . మరోసారి అంబర్ పేట్ సిపిఎం పార్టీ కన్వీనర్ గా మహేందర్ ఎన్నుకోవడం జరిగింది కమిటీ సభ్యులుగా జి రాములు, ఎల్ సోమయ్య,షబానా బేగం, ఎండీ అఖిల్, బి సుబ్బారావు, నాగేందర్, నిరంజన్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో అంబర్ పేట్ పార్టీ సభ్యులు నగర కమిటీ సభ్యురాలు వరలక్ష్మి ఏసు వై శీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సుశీలమ్మ ఫౌండేషన్ అండగా ఉంటుంది

**మునుగోడు, జూలై 6 (వెలుతురు):**
ఉత్తమ విద్యను పొందడానికి విద్యార్థిని, విద్యార్థులకు సుశీలమ్మ ఫౌండేషన్ అండగా ఉంటుందని ఫౌండేషన్ చైర్ పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన మునుగోడు ప్రభుత్వ క్యాంపు కార్యాలయం వద్ద 2024-25 విద్యా సంవత్సరంలో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో మొదటి,ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించి నగదు బహుమతి ప్రతిభా పురస్కారాలు ప్రధానం చేశారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 62 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 188 విద్యార్థిని, విద్యార్థులను సన్మానించి ప్రతిభా పురస్కారాలతో పాటు మొత్తం 21 లక్షల నగదు బహుమతిని అందజేశారు. కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను ఎంకరేజ్ చేయడానికి ఈ కార్యక్రమం చేపట్టామని ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు ఆర్థిక సహకారం అందిస్తూ ప్రోత్సాహం కలిగిస్తే ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మంచి సంకల్పంతో ఈ






కార్యక్రమం చేపట్టారు అన్నారు.ఈ వినూత్న కార్యక్రమంతో మిగతా విద్యార్థిని విద్యార్థులకు స్ఫూర్తి కలుగుతుందన్నారు. ప్రతి మండలంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే పని చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ చాలామంది ప్రైవేట్ పాఠశాలలు పిల్లలను చదివించడం ఒక స్టేటస్ లాగా భావిస్తున్నారని ఆ ఆలోచన నుండి బయటపడడానికి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. పేద విద్యార్థులు చదువుకు గత ప్రభుత్వం కంటే ఎక్కువగానే ఈ ప్రజా ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. దీనికి నిదర్శనం నియోజకవర్గంలలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణమే అన్నారు.పిల్లలను పాఠశాలలకు పంపించడం తో తమ బాధ్యత అయిపోయిందని తల్లిదండ్రులు అనుకోవద్దని ఉపాధ్యాయులు 50% బాధ్యత తీసుకుంటే మిగతా 50 శాతం తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని హితవు పలికారు.మారిన ప్రపంచంలో తల్లిదండ్రులు పిల్లల్ని ఒక కంట కనిపెడుతూ ఉండాలన్నారు.పిల్లలకు సమాజంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ బడులను అభివృద్ధి చేయడానికి 100% నేను సపోర్ట్ చేస్తానని ప్రభుత్వ పాఠశాలలో పిల్లల సంఖ్య పెంచాల్సిన బాధ్యత మీదేనన్నారు.


బోధించు!
సమీకరించు !!
పోరాడు !!!
దండోరా
1994 - 2025
జూలై 7 MRPS 31వ ఆవిర్భావ దినోత్సవం మరియు
నవభారత సామాజిక ఉద్యమాల పితామహుడు
పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారికి
హార్థిక జన్మదిన శుభాకాంక్షలు
మాదిగ జర్నలిస్ట్ ఫోరం తెలంగాణ రాష్ట్రం